## ఎంసెట్ అభ్యర్థులకు ఊరట

### కనీస మార్కుల నిబంధన నుంచి మినహాయింపు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఎంసెట్ అర్హత సంపాదించి ర్యాంకులు పొందని అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఊరట కల్పించింది. ఎంసెట్‌లో ఇంటర్మీడియెట్ లేదా తత్సమాన పరీక్షల్లో కనీస మార్కుల నిబంధన నుంచి అభ్యర్థులకు మినహాయింపు ఇచ్చింది. దీంతో వారు ఇంజినీరింగ్ ప్రవేశాలు పొందేందుకు అవకాశం ఏర్పడింది. కోవిడ్-19 నేపథ్యంలో ఇంటర్‌లో ఫెయిలైన విద్యార్థులను 35 శాతం మార్కులతో రాష్ట్ర ప్రభుత్వం పాస్ చేసిన విషయం తెలిసిందే. దీంతో 35 శాతం మార్కులు వచ్చిన విద్యార్థులు ఎంసెట్‌లో ర్యాంకులు పొందలేకపోయారు. ఇప్పుడు ఆ నిబంధనకు మినహాయింపు ఇస్తూ విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి చిత్రా రామచంద్రన్ జిఒ 201 గురువారం విడుదల చేశారు. ఎంసెట్‌లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఇంజినీరింగ్ కౌన్సెలింగ్‌లో పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఆదేశాలు 2020-21 విద్యాసంవత్సరానికే వర్తిస్తాయని స్పష్టం చేశారు.

**నేటినుంచి వెబ్ ఆప్షన్ల నమోదు**

ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎంసెట్ ప్రవేశాల తుదివిడత కౌన్సెలింగ్ ప్రక్రియ శనివారం నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు ఎంసెట్ ప్రవేశాల కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ నవీన్‌మిత్తల్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 31న ఆన్‌లైన్‌లో ప్రాథమిక సమాచారం అందుబాటులో ఉంటుందని తెలిపారు. శుక్రవారం నుంచి వచ్చేనెల 2 వరకు వెబ్‌ఆప్షన్లు నమోదు చేసేందుకు అవకాశముందని వివరించారు.



## అఫ్రిదీని అభినందించిన సిపి

ప్రజాశక్తి - కల్చరల్

హైదరాబాద్ వరద ప్రాంతాల్లో నిరంతరంగా సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్న సామాజికవేత్త ఖాజా ఆఫ్రిదీని రాచకొండ పోలీస్ కమిషనర్ మహేష్ భగవత్ అభినందించారు. ఈ సందర్భంగా మెమోంటోను అందజేసి సత్కరించారు. విపత్కర పరిస్థితుల్లో సహాయం చేసేందుకు యువత ముందుండాలని సిపి పిలుపునిచ్చారు. హైదరాబాద్ ముంపు ప్రాంతాల్లో ఖాజా ఆఫ్రిది టీమ్ చేసిన సహాయ కార్యక్రమాలను మహేశ్ భగవత్ కొనియాడారు.

# 20 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్, మ్యుటేషన్

- ధరణి పోర్టల్ ప్రారంభించిన సిఎం కెసిఆర్
- విఆర్ఒలను ఆయా శాఖల్లో భర్తీ
- కౌలురైతులను గుర్తించం : ముఖ్యమంత్రి




సభలో మాట్లాడుతున్న సిఎం కెసిఆర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ధరణి పోర్టల్ దేశానికే ట్రెండ్ సెట్టర్‌గా నిలువబోతున్నదనీ, ఇప్పటికే ఆయా రాష్ట్రాల సిఎంలు, ఉన్నతాధికారులు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నారని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. పారదర్శకతతో కూడిన ధరణితో భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లభించనుందని ఆశాభావం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో సమగ్ర భూసర్వేలో భాగంగా రాష్ట్రంలోని ప్రతి ఇంచుభూమినీ డిజిటల్ పద్ధతిలో కొలుస్తామనీ, అక్షాంశాలు, రేఖాంశాల ఆధారంగా భూ యజమానులకు టైటిల్ గ్యారంటీ ఇచ్చే దిశగా ముందుకెళ్తున్నామని చెప్పారు. సంస్కరణలు వచ్చినప్పుడు బాలారిష్టాలుంటాయనీ, వాటిని తట్టుకుని ముందుకుపోయినప్పుడే విజయం దక్కుతుందని అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి తహశీల్దారు కార్యాలయంలో ధరణి పోర్టల్‌ను సిఎం కెసిఆర్ గురువారం ప్రారంభించారు. అనంతరం లింగాపూర్ తండా సమీపంలో ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడారు. 1969 తెలంగాణ ఉద్యమంలో జైలుపాలైన వీరారెడ్డి స్వగ్రామమైన మూడుచింతలపల్లిలో ధరణి పోర్టల్ ప్రారంభించడం గర్వకారణంగా ఉందన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలోని సారవంతమైన భూముల్లో కూరగాయల సాగును ప్రోత్సహించాలనీ, దీనికోసం ప్రత్యేకంగా హార్టికల్చర్ అధికారులను నియమిస్తామని ప్రకటించారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టుల ద్వారా మేడ్చల్ మల్కాజిగిరి నియోజకవర్గంలోని చెరువులను నింపుతామన్నారు.



ధరణి పోర్టల్ ఆవిష్కరణ అనంతరం విజయ చిహ్నం చూపిస్తున్న కెసిఆర్

**ఎంతో శ్రమపడ్డాం.. విఆర్ఒలను అడ్జెస్ట్ చేస్తాం..**

భూ సమస్యలతో రాష్ట్ర రైతులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు శాశ్వత మార్గం చూపాలనే ఆలోచనతో ఐదేండ్ల కిందనుంచే పని ప్రారంభించామని సిఎం కెసిఆర్ చెప్పారు. భూవివాదాలకు చెక్‌పెట్టేందుకు ఏదిశలో ముందడుగు వేయాలనే దానిపై తర్జనభర్జనపడ్డామనీ, మొదట్లో ఉన్నతాధికారులే ఇది సాధ్యం అవుతుందా? అని ఆందోళనకు గురయ్యారని చెప్పారు. అయినా, రైతులకు మేలు చేయాలనే దృఢ సంకల్పంతో ప్రణాళికలతో ముందుకెళ్లామన్నారు.

టిఆర్ఎస్ పార్టీకి నమ్మి ప్రజలు పట్టినందుకు తప్పటడుగులు వేయకుండా నిర్దాక్షిణ్యంగా కఠిన నిర్ణయాలు తీసుకున్నామనీ, అందులో భాగంగానే వీఆర్వో వ్యవస్థను తొలగించామని వివరించారు. వారిని ఆయా శాఖల్లో ఉన్న ఖాళీ పోస్టుల్లో భర్తీచేస్తామని మరోమారు భరోసానిచ్చారు. ధరణి పోర్టల్‌లో 99 శాతం సాంకేతిక సమస్యలు రాకుండా రూపకల్పన చేశామన్నారు. ట్యాంపరింగ్‌కు అవకాశమే లేదన్నారు.

**రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు లేదు**

భూ రిజిస్ట్రేషన్ల ఛార్జీల్లో ఒక్క పైసాకూడా పెంచలేదనీ, పాత ఛార్జీలే వర్తిస్తాయని సిఎం కెసిఆర్ ప్రకటించారు. ధరణి పోర్టల్‌లో అక్రమ రిజిస్ట్రేషన్లకు ఆస్కారం లేదని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ల కోసం పైరవీలు చేసే అవసరం కూడా ఉండదన్నారు.

మీ-సేవా, ధరణి పోర్టల్ వ్యక్తిగతంగా కార్యాలయానికి వెళ్లి భూములు రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చని సూచించారు. ధరణి పోర్టల్ నమూనా పత్రాలను అందుబాటులో ఉంచామన్నారు. నమూనా పత్రాల ఆధారంగా ఎవరికి వారే రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేసుకోవచ్చునని వివరించారు. కొత్తగా జరిగే క్రయవిక్రయాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ 15 నిమిషాల్లోనే పూర్తవుతుందన్నారు.

**కోర్టు కేసులను పరిష్కరిస్తాం.. పోడు భూములకు పట్టాలిస్తాం**

కోర్టు కేసుల్లో ఉన్న భూముల వివాదాలను తీర్పుల ప్రకారం పరిష్కరిస్తామని సిఎం కెసిఆర్ చెప్పారు. కౌలు రైతులను గుర్తించబోమని మరోమారు స్పష్టంచేశారు. ఏమైనా సమస్యలుంటే కౌలురైతులు-భూయజమానులు పరిష్కరించుకోవాల్సిందేననీ, దానికి ప్రభుత్వానికి సంబంధం లేదని నొక్కిచెప్పారు. పట్టాదారుపాసు పుస్తకంలో అనుభవదారుని కాలం ఉండటం వల్ల కౌలుదారులు కోర్టులకెక్కడం వల్ల భూయజమానులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఇలాంటి సమస్యలుండొద్దనే గతంలో పట్టాదారుపాసుపుస్తకంలో ఉన్న 37 కాలాలను తొలగించి మూడు కాలాలే పెట్టామన్నారు. సాదాబైనామాలకు ఇప్పటికే 1,64,000 దరఖాస్తులు వచ్చాయనీ, రైతులకు చివరి అవకాశం మరో వారం గడువు పెంచుతున్న నేపథ్యంలో వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. పోడుభూముల సమస్యను పరిష్కరించి పట్టాలిచ్చి ముగింపు పలుకుతామన్నారు. ఇక భవిష్యత్ దేవాదాయ, వక్ఫ్, అటవీ భూములకు పట్టాలిచ్చే ప్రసక్తే లేదన్నారు.

**కేంద్రం జిఎస్‌టి డబ్బులను ఎగ్గొడుతున్నది**

కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టి డబ్బులను ఎగ్గొడుతున్నదనీ, అయినా, సంక్షేమపథకాలను, రైతుబంధును సమర్థవంతంగా అమలు చేస్తున్నామని సిఎం కెసిఆర్ చెప్పారు. కెసిఆర్ బతుకున్నంతకాలం రైతుబంధు పథకం అమలు చేస్తామన్నారు. రైతుల బాకీలు తీరిపోయి సొంతపెట్టుబడితో పంటలు పండే సమయం రావాలని ఆకాంక్షించారు. ఎఫ్‌సిఐ చైర్మెన్ చెప్పిన వివరాల ప్రకారమే. దేశంలోని అన్ని రాష్ట్రాలు కలిపి ఎఫ్‌సిఐకి 45 శాతం ధాన్యం సమకూర్చితే..ఒక్క తెలంగాణే 55 శాతం ఇచ్చిందని చెప్పారు. ఆర్‌బిఐ, ఆర్థిక మంత్రిత్వ శాఖ నివేదికల ప్రకారం 2014లో రాష్ట్రంలో తలసరి ఆదాయం 1,12,000 ఉంటే ఆరేండ్ల కాలంలో అది రెట్టింపైందన్నారు. అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ ఐదో స్థానంలో ఉందని చెప్పారు.



## ఎమ్మెల్సీగా కవిత ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా కల్వకుంట్ల కవిత గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తన కార్యాలయంలో ఆమెతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో శాసనసభ వ్యవహారాల మంత్రి ప్రశాంత్‌రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అక్టోబర్ 10వ తేదీన పోలింగ్ జరిగింది. మొత్తం 823 మంది ఓట్లలో టిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన కవిత 728 ఓట్లు సాధించి ఘనవిజయం సాధించారు. ఈ ఎన్నికలో బిజెపికి 56 ఓట్లు, కాంగ్రెస్‌కు 29ఓట్లు పోలయ్యాయి. చెల్లని ఓట్లు 10 ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

## రేపు జనగామ జిల్లాలో రైతువేదిక ప్రారంభం

### హాజరుకానున్న సిఎం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ముఖ్యమంత్రి కెసిఆర్ శనివారం జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలో రైతు వేదికను ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం సమీపంలోని పల్లె ప్రకృతి వనాన్ని సందర్శిస్తారు. ఆ సందర్భంగా రైతులు, ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగిస్తారు. రైతు వేదికల ఉద్దేశాన్ని, వాటి ఆవశ్యకతను, తద్వారా జరిగే కార్యకలాపాలను వివరిస్తారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన రైతుబంధు కమిటీలను ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, మంత్రులు ఎర్రబెల్లి దయాకరరావు, సత్యవతి రాథోడ్, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా రాజేశ్వరరెడ్డితోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

LAURUS Labs
Knowledge . Innovation . Excellence
**Laurus Labs Limited**
CIN: L24239AP2005PLC047518
**Registered Office:** Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam – 531021, Andhra Pradesh
**Corporate Office:** 2nd Floor, Serene Chambers, Road No.7, Banjara Hills, Hyderabad – 500 034, Telangana
Phone: +91 40 6659 4333; Fax: +91 40 6659 4320
Email: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com

**NOTICE OF RECORD DATE**

**NOTICE** is hereby given pursuant to the provisions of Section 91 of the Companies Act, 2013 and rules made thereunder and the Regulations 42 and 43 of the Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, that the Board of Directors at their meeting held on October 29, 2020 approved for the payment of interim dividend for FY 2020-21 @ **Rs. 0.80/- (40%) per share of Face Value of Rs. 2/- each** and **"November 11, 2020"** is fixed as **"Record Date"** for determining the eligibility of the Shareholders and the Dividend amount will be paid on or after November 19, 2020.

Further, the notice is also available on the website of the Company at www.lauruslabs.com.

Place: Hyderabad
Date: October 29, 2020

By order of the Board
**For Laurus Labs Limited**
Sd/- **G. Venkateswar Reddy**
**Company Secretary**



## క్వింటాల్‌కు రూ.2500 చెల్లించాలి

- రహదారిపై రైతన్నల ధర్నా
- స్టేషన్‌కు తరలించిన పోలీసులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సన్నరకం వరి క్వింటాల్‌కు రూ.2500 చెల్లించాలని డిమాండ్ చేస్తూ రైతన్నలు ధర్నాకు దిగారు. సుమారు గంటసేపు రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం మహమ్మద్ నగర్, కన్నారం, ధర్మసాగర్ గ్రామాలకు చెందిన సుమారు 150 మంది రైతులు మహమ్మద్ నగర్ గేట్ వద్ద మెదక్-హైదరాబాద్ రహదారిపై గంటసేపు బైటాయించారు. ప్రభుత్వ తీరును ఖండించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. నియంత్రిత సాగు ద్వారా సన్నరకం వడ్లను పండించాలని చెప్పిన ప్రభుత్వం వాటిని కొనుగోలు చేయడంలో విఫలమైందన్నారు. మద్దతు ధర లేకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నదన్నారు. సన్నరకం వరిలో దోమపోటులాంటి రోగాలతో తీవ్ర నష్టం జరగగా, మరోవైపు అకాల వర్షాలూ నష్టం కలిగించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సమయంలో చేతికందిన కాసింత ధాన్యానికి మద్దతు ధర చెల్లించకపోవడం దారుణమన్నారు. అప్పులు తెచ్చి పెట్టిన పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఉండటంతో ఇంకా తీవ్రంగా అప్పుల్లో కూరుకుపోతున్నామని తెలిపారు. కాగా రాస్తారోకో విషయం తెల్సుసుకున్న తూప్రాన్ డీఎస్పీ కిరణ్ కుమార్, నర్సాపూర్ సిఐ లింబాద్రి, స్థానిక ఎస్ఐ రాజశేఖర్ ఘటనా స్థలానికి చేరుకొని రైతులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



## యశోదలో 'బ్రెయిన్ స్ట్రోక్' పై అవగాహన

ప్రజాశక్తి - హైదరాబాద్

యశోద హాస్పిటల్స్ సికింద్రాబాద్‌లో "వరల్డ్ స్ట్రోక్ డే" సందర్భంగా "జాయిన్ ద ఫైట్ ఎగైనెస్ట్ స్ట్రోక్" పేరిట బ్రెయిన్ స్ట్రోక్‌పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దీన్ని హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ అంజని కుమార్ గురువారం లాంఛనంగా ప్రారంభించారు. "పక్షవాతం పురుషుల్లోనే ఎక్కువగా వస్తుంది. దురలవాట్లు, దీర్ఘకాలిక వ్యాధులే ఇందుకు కారణం. డయాబెటీస్ (మధుమేహం), రక్తపోటు, స్థూలకాయం సమస్యలు ఉంటే పక్షవాతం పొంచి ఉన్నట్లే. చాలామందిలో 50 ఏళ్లు వచ్చిన తర్వాత పక్షవాతం వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి వయస్సు మీదపడిన తర్వాత ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవడం ఉత్తమం." అంజని కుమార్ పేర్కొన్నారు. స్ట్రోక్ వచ్చిన తరువాత వీలైనంత త్వరగా హాస్పటల్‌కి రాగలిగితే పక్షవాతం వచ్చినా కూడా ఎప్పటిలాగే జీవించే వీలుంటుందని.. వేగంగా స్పందిస్తే 'పక్షవాతం' ముప్పు నుండి రక్షణ పొందవచ్చని యశోద హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జిఎస్.రావు తెలిపారు.

# రాష్ట్రం ఏర్పాటుతోనే రైతుల జీవితాల్లో మార్పు

- దుబ్బాకలో కారు గెలిస్తే రాష్ట్రంలో డబుల్ ఇంజన్ గ్రోత్ : హరీశ్
- ప్రచారం వేగం పెంచిన ప్రధాన పార్టీలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఉప ఎన్నికల ఓటింగ్‌కు ఇంకా ఐదు రోజులే ఉండటంతో అన్ని పార్టీల నేతలు ప్రచారంలో వేగం పెంచారు. పార్టీ అగ్రనేతలంతా దుబ్బాకకు మకాం మార్చారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంతోనే రైతుల జీవితాల్లో మార్పు వచ్చిందని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. గురువారం తొగుట మండలం ఘనపూర్, గుడికందుల గ్రామాల్లో అందోల్ ఎమ్మెల్యే, మండల ఎన్నికల ఇన్‌ఛార్జ్ క్రాంతికిరణ్‌తో కలిసి రోడ్‌షో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, టిడిపి పాలనలో రైతుల ఆత్మహత్యలే మిగిలాయన్నారు. నాటి నైజాం నుంచి నిన్నటి సమైక్యాంధ్రుల పాలన వరకు ప్రతి ఒక్కరూ భూమి ఉన్న వారి వద్ద శిస్తు వసూలు చేశారని తెలిపారు. కానీ ఒక్క కెసిఆర్ మాత్రం భూమి ఉన్న ప్రతి వారికి రైతుబంధు పథకం ద్వారా డబ్బులు ఇస్తున్నారన్నారు. బిజెపి విదేశీ మక్కలు తెచ్చి తెలంగాణ కోళ్లకు పోస్తే.. ఇక్కడి మక్కలు ఎక్కడ epaper.prajasakti.com [illegible] మార్కెట్లను



ప్రయివేటుపరం చేసి రైతులకు మద్దతు ధర లేకుండా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తోందని విమర్శించారు. రాదనుకున్న తెలంగాణను, కాదనుకున్న కాళేశ్వరం నీళ్లను తెచ్చిన ఘనత కెసిఆర్‌దేనని అన్నారు. బీహార్ ఎన్నికల్లో మోడీ అంటున్న డబుల్ ఇంజన్ గ్రోత్‌ను.. దుబ్బాకలో టిఆర్ఎస్ అభ్యర్థి గెలిచి రాష్ట్ర ప్రభుత్వం సాధిస్తుందన్నారు. ఈ సందర్భంగా శివ్వంపేట మండలం పెద్దగొట్టిముక్కుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు జీఎస్ఎం సంస్థ చైర్మన్ గుండ సురేష్, మంగలి శ్రీనివాస్ మంత్రి హరీశ్‌రావు, నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు.

**తప్పుడు ప్రచారం నమ్మకండి : గీతారెడ్డి**

అమరవీరుల త్యాగఫలితంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని కొందరు దోచుకుంటూ ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, మాజీ మంత్రి డాక్టర్ గీతారెడ్డి అన్నారు. గురువారం దుబ్బాక ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్ మండలం చిన్నఆరేపల్లిలో ఆమె విలేకరులతో మాట్లాడారు. దళితులకు మూడెకరాల భూమి, ఎస్సీ, ఎస్టీలకు సబ్ ప్లాన్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు.. కేసీఆర్ ఇచ్చిన హామీలేవీ ప్రజలకు అందలేదన్నారు. ఈ ఏడేండ్లు కేవలం సిఎం కుటుంబం మాత్రమే బాగుపడ్డదని తెలిపారు. బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు తోడు దొంగలు అన్నారు.

**రాష్ట్రంలో రజాకార్ల రాజ్యం : బండి సంజయ్**

రాష్ట్రంలో రజాకార్ల రాజ్యం నడుస్తోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, అభ్యర్థి రఘునందన్‌రావు, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మాజీ ఎంపి సురేష్‌లు అన్నారు. మిరుదొడ్డి మండలం మోతే, కసులాబాద్, మిరుదొడ్డిలో బిజెపి నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. దుబ్బాక ఫలితాలు.. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు అహంకారానికి నాంది కావాలన్నారు. తెలంగాణ అమరవీరుల అంటే సీఎం కేసీఆర్ కుటుంబం కాదని... విద్యార్థి శ్రీకాంతాచారి, కానిస్టేబుల్ కిష్టయ్య లాంటి వారని అన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మల్లన్నసాగర్ బాధితులకు పూర్తిగా న్యాయం జరుగుతుందన్నారు. అభ్యర్థి రఘునందన్ రావు మాట్లాడుతూ ఎన్నికల ఫలితాల తర్వాత మంత్రి హరీశ్‌రావు తనంతట తానే షూట్ చేసుకునే పరిస్థితి వస్తదని తెలిపారు.

LAURUS Labs
Knowledge . Innovation . Excellence

**Laurus Labs Limited**

**Regd.Office:** Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam - 531 021, Andhra Pradesh, India.
**Corporate Office:** 2nd Floor, Serene Chambers, Road No. 7, Banjara Hills, Hyderabad - 500 034, Telangana, India.
Tel: +91 40 3980 4333 ; Fax: +91 40 3980 4320 ; E-mail: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com
**(CIN: L24239AP2005PLC047518)**

Extract of Unaudited Consolidated Financial Results of Laurus Labs Limited for the quarter and half year ended September 30, 2020 which are prepared in compliance with Indian Accounting Standards. (₹ in Crores)

| SL. No. | Particulars | Quarter ended | | | Half year ended | | Year ended |
|---|---|---|---|---|---|---|---|
| | | 30-Sep-20 | 30-Jun-20 | 30-Sep-19 | 30-Sep-20 | 30-Sep-19 | 31-Mar-20 |
| | | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Audited) |
| 1 | Total revenue from operations | 1,138.84 | 974.32 | 712.42 | 2,113.16 | 1,262.99 | 2,831.72 |
| 2 | Net Profit for the period (Before tax, Exceptional and/or Extraordinary items) | 314.31 | 221.47 | 65.77 | 535.78 | 85.16 | 293.61 |
| 3 | Net Profit for the period before tax (After Exceptional and/or Extraordinary items) | 314.31 | 221.47 | 65.77 | 535.78 | 85.16 | 293.61 |
| 4 | Net Profit for the period after tax (After Exceptional and/or Extraordinary items) | 242.27 | 171.78 | 56.55 | 414.05 | 71.65 | 255.27 |
| 5 | Total Comprehensive Income for the period | 250.68 | 172.51 | 56.44 | 423.19 | 72.17 | 243.90 |
| 6 | Equity Share Capital | 107.20 | 106.91 | 106.91 | 107.20 | 106.91 | 106.91 |
| 7 | Reserves (Excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet | | | | | | 1,662.86 |
| 8 | Earnings Per Share (of ₹ 2/- each) | | | | | | |
| | 1. Basic : ₹ * | 4.53 | 3.21 | 1.06 | 7.74 | 1.35 | 4.79 |
| | 2. Diluted : ₹ * | 4.50 | 3.21 | 1.06 | 7.71 | 1.34 | 4.79 |

* Not annualised for quarter and half year ended. The equity shares of the Company of ₹ 10/ has been sub-divided into 5 equity shares of ₹ 2/- each w.e.f. September 30, 2020, accordingly EPS has been restated for all the periods presented.

**Notes :**

1. Additional information on Unaudited standalone financial results for the quarter and half year ended September 30, 2020 (₹ in Crores)

| SL. No. | Particulars | Quarter ended | | | Half year ended | | Year ended |
|---|---|---|---|---|---|---|---|
| | | 30-Sep-20 | 30-Jun-20 | 30-Sep-19 | 30-Sep-20 | 30-Sep-19 | 31-Mar-20 |
| | | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Audited) |
| 1 | Total revenue from operations | 1,127.30 | 970.41 | 705.86 | 2,097.71 | 1,247.12 | 2,797.34 |
| 2 | Profit before tax | 312.49 | 208.84 | 68.35 | 521.33 | 89.61 | 304.48 |
| 3 | Profit after tax | 237.59 | 158.78 | 59.54 | 396.37 | 76.57 | 267.05 |
| 4 | Total Comprehensive Income for the period | 245.94 | 160.39 | 59.83 | 406.33 | 77.57 | 257.43 |

2. The above is an extract of the detailed format of Quarterly/Half yearly Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly/Half yearly Financial Results are available on the websites of the Stock Exchanges and the Company namely www.bseindia.com, www.nseindia.com and www.lauruslabs.com

3. The above financial results of the Company as reviewed by the Audit Committee has been approved by the Board of Directors at its meeting held on October 29, 2020.

By order of the Board
**For Laurus Labs Limited**

Place: Hyderabad
Date : October 29, 2020

**Dr. Satyanarayana Chava**
Whole Time Director & Chief Executive Officer